మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 10 అక్టోబరు 2024 పేజీలు 8

# కాంగ్రెస్‌లో సీనియర్లకు పెద్దపీట

- పదవులతో వారికి గౌరవం
- ప్రతి మేజర్ జిపిలో గ్రంథాలయం ఏర్పాటు
- గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కష్టబడి పనిచేసిన సీనియర్లకు తగిన గుర్తింపు ఇవ్వడమే కాకుండా వారికి పెద్దపీఠ వేస్తాము అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా సీనియర్లకు పదవులు ఇచ్చి తగిన గౌరవం కల్పిస్తాము అని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎయస్‌యన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి పదవి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అథితిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగార్థులకు పోటీ పరీక్షలకు కావల్సిన మెటీరియల్స్ ను ప్రతి గ్రంథాలయంలో అందుబాటులోకి తెస్తాం. సీనియర్లకు పార్టీ పదవులు వస్తాయి. రాబోయే ఎన్నికల్లో మన సత్తా చూపించాలి. నియోజకవర్గం లోని ప్రతి మేజర్ గ్రామ పంచాయతీలో ఒక గ్రంథాలయం ఏర్పాటు కు కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సమ్ముచిత స్థానం లభిస్తుందని, అందుకే బిసి వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు గా నియమించడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. ఈ జిల్లాలో కూడా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో కాపాడేందుకు ఎంతోమంది సీనియర్లు కృషి చేశారని, రాబోయే రోజుల్లో వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని, రాష్ట్ర మంతా కూడా సీనియర్లకు పార్టీ పదవులు లభించే అవకాశం ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. ఆరోజుల్లో బ్రిటిష్ పాలనకు, ఇక్కడి నిజాంకు వ్యతిరేకంగా గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి మన పాలమూరు బిడ్డ పల్లెర్ల హనుమంతరావు పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా మెదక్ ఎంపీ గా పనిచేశారని, వారు ఈ జిల్లాలో గ్రంథాలయ ఉద్యమాన్ని చేసి, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి, నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి అని, అలాంటి మహెూన్నతమైన వ్యక్తిని ఈరోజు గ్రంథాలయ చైర్మన్ ప్రమాణస్వీకార మహెూత్సవం సందర్భంగా, గుర్తు చేసుకోవడం, మళ్ళీ ఒకసారి వారు మిగతా 2లో



# ప్రణాళికబద్ధంగా వరి కొనుగోలు చేయాలి

- జిల్లాలో 251 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించండి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికతో సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరగాలని జిల్లా కలెక్టర్ అధికారులు ను ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఖరీఫ్ 2024 %-% 25, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సులో పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఆయా శాఖల అధికారుల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలతో, రైస్ మిల్లర్లతో, ఐకెపిలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి ఈ సీజన్లో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. జిల్లాలో 251 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం వరి ధాన్యం క్వింటాల్ కు రూ 2320/-, సాధారణ వరి రకంనకు రూ. 2300/- లు, సన్న రకం ధాన్యాన్ని కి అదనంగా 500 రూ.లు బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల రైతులు ఇబ్బందులు పడినా, బిల్లుల చెల్లింపులలో జాప్యం చేసినా సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు మిగతా 2లో

# రైతులందరికీ రుణాలు ఇవ్వండి

- అర్హత కలిగి రుణమాఫీ కాని వారి వివరాలు ఇవ్వండి
- ఎన్.పీ.ఏ. ఖాతాల విషయం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- బ్యాంకర్ల సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, మేజర్‌న్యూస్:** రుణమాఫీ జరిగిన రైతుల్లో నూటికి నూరు శాతం మందికి మళ్లీ ఖరీఫ్ పంట రుణాలను అందించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి బ్యాంకర్లను కోరారు. రూ.2 లక్షలకు లోపు మాఫీ కాని రుణాలు, రూ.2 లక్షలకు పైబడి ఉన్న పంట రుణాల వివరాలను తనకు వెంటనే ఇవ్వాలని రుణమాఫీ వస్తుందన్నఆశతో రుణమొత్తాలు చెల్లించక ఎన్.పీ.ఏలుగా మారిన కారణంగా రుణమాఫీ కాని రైతుల ఖాతాల వివరాలను కూడా తనకు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేలా తాను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్టాడారు. ప్రభుత్వం సూచించిన విధంగా రూ.2 లక్షలకు లోపు రుణాలు ఉన్నా రుణమాఫీ కాని అన్ని ఖాతాల వివరాలు తనకు కావాలని కోరారు. ఎన్.పీ.ఏలుగా మారిన కారణంగా రుణమాఫీ జరగని రైతుల ఖాతాల వివరాలు కూడా తనకు ఇస్తే వాటి విషయం గురించి కూడా మాట్లాడి అలాంటి ఖాతాలకు చెందిన రైతులకు కూడా రుణాలు మాఫీ చేయించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం రూ.2 లక్షలకు పైబడి రుణాలు కలిగిన రైతులకు కూడా రుణమాఫీ చేయాలనే ఉద్దేశ్యంలో ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో చెప్పడం జరిగిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే రూ.2 లక్షలకు పైగా రుణాలు కలిగిన రైతులు మిగతా 2లో

# భాజపా సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని విజయవంతం చేయాలి

- పాలమూరు ఎంపీ డీకే అరుణ



**కొత్తకోట మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ అన్నారు. గురువారం కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 7, 11వ వార్డులలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల భాజపా ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా దేవీ నవరాత్రులను పురస్కరించుకొని మున్సిపల్ పట్టణ కేంద్రంలోని భవాని శంకర్ ఆలయంలో, కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ జగన్మాత కృపా కటాక్షాలు స్వీకరించి అర్చకుల ఆశీర్వచనాలు అందుకున్నారు. బిజెపి సభ్యత్వ నమోదు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు, భూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అందరూసభ్యత్వ నమోదునుచేసే విధంగా మిగతా 2లో

# తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి
- ఆటపాటలతో సందడిగా మారిన ఐడిఓసి కార్యాలయం

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించటానికి బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన మహిళా సిబ్బంది తీరొక్క పువ్వులతో బతుకమ్మలను మిగతా 2లో



## కాంగ్రెస్‌లో సీనియర్లకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

చేసిన సేవలను ఈ సందర్భంగా మననం చేసుకోవడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. మున్సిపాలిటీ నుంచి 8% గ్రంథాలయాలకు కేటాయిస్తే ప్రతి గ్రామంలో, కాలనీల్లో గ్రంథాలయాలను స్థాపించి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్.పి.వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, మిథున్ రెడ్డి, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, నారాయణ పేట గ్రంథాలయ చైర్మన్ వి.విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అమరేందర్ రాజు, అజ్మత్ అలి, హన్వాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు ఫయాజ్, ఎస్సి సెల్ సాయిబాబా, ఐఎన్టిసియు రాములు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అవేజ్, చర్ల శ్రీనివాస్, శివప్రసాద్ రెడ్డి, జేసిఆర్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి. ధర్మ పూర్ నర్సింహ్మారెడ్డి, మహబూబ్ నగర్ పురపాలక సంఘం కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణాలు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అదనపు మొత్తాలను బ్యాంకులకు చెల్లిస్తే రూ.2 లక్షల వరకూ రుణమాఫీని ప్రభుత్వం విడతల వారీగా అమలు చేయనుందని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. బ్యాంకర్లు రైతుల నుంచి అదనపు మొత్తాలను కట్టించుకొన్న తర్వాత రుణమాఫీకి అర్హత పొందిన రైతుల జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. భార్యాభర్తలు వేర్వేరుగా రెండు బ్యాంకుల్లో తీసుకున్న రుణాల మొత్తం రూ.2 లక్షల కంటే ఎక్కువైనప్పుడు కూడా రుణమాఫీ కాలేదని బ్యాంకర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, రెండు ఖాతాల్లో ఏదో ఒక ఖాతాలో అదనపు రుణమొత్తం మేరకు రుణాన్ని తిరిగి కట్టించుకోవడం ద్వారా ఆ కుటుంబం రుణమాఫీకి అర్హత పొందేలా చూడాలని అనిరుధ్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలో రుణమాఫీ జరిగిన రైతుల్లో 80 నుంచి 85 శాతం మంది రైతులకు మళ్లీ రుణాలు ఇచ్చామని బ్యాంకర్లు చెప్పగా 100 శాతం రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంకర్లు రైతుల పట్ల మృదువుగా వ్యవహరించాలని, వారికి రుణమాఫీ జరగని పక్షంలో మాఫీ జరగకపోవడానికి ఉన్న నిజమైన కారణాలనే వివరించి చెప్పాలని సూచించారు. కాగా రూ.2 లక్షలకు లోపు రుణాలు కలిగి ఉన్న వారిలో ఎంత మందికి రుణమాఫీ జరగలేదనే వివరాలు బ్యాంకర్ల వద్ద కూడా లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేసారు. వ్యవసాయశాఖ ద్వారా రుణమాఫీపై చేపట్టిన 10 రోజుల స్పెషల్ డ్రైవ్ ను కొనసాగించాల్సిందేనని, రైతుల నుంచి అన్ని వివరాలను తీసుకోవాల్సిందేనని చెప్పారు. ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు. రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు ఉదారంగా వ్యవహరించాలని ఇదివరకు సమర్పించిన వివరాల కోసమే మళ్లీ మళ్లీ వారిని తిప్పించుకోవడం, రైతులతో కసురు కోవడం లాంటివి చేయకూడదని అనిరుధ్ రెడ్డి హితవు చెప్పారు. ఈ సమావేశంలో జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల ప్రతినిధులతో పాటుగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, వ్యవసాయశాఖ ఏడీఏ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### భాజపా సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయు నాయకులు మరింత చురుగ్గా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. వందకు పైగా సభ్యత్వాలు నమోదు చేసిన వారికి స్థానిక సంస్థల్లో మొదటి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ, దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి , మహబూబ్ నగర్ బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వనపర్తి భాజపా మాజీ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్ భరద్ భూషణ్, మండల అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, బాజాప సీనియర్ నాయకులు, దాబా శ్రీనివాస్ రెడ్డి, అబ్బ నరేందర్ గౌడ్, నారాయణమ్మ వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజారాం, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి, మండల పదాధికారులు భాజాప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తం అవసరం అయితే వెబ్ సైట్‌ను శోధించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అత్యవసరంగా రక్తం అవసరం అయితే eraktkosh.mohfw.gov.in వెబ్ సైట్‌ను శోధ జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి జిల్లాలో రక్తదాన శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించి రక్త నిల్వలకు కొదవ లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన రెడ్ క్రాస్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో అత్యవసరంగా రక్తం అవసరం వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల గ్రూప్ ల యూనిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, డా . చైతన్య, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సయ్యద్ కలం పాషా, జిల్లా కోఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్, కార్యదర్శి కృష్ణ సాగర్, సభ్యులు యాదగిరి, తిర్మలేష్, ఎన్.జి. ఒ తరపున చిన్నమ్మ థామస్ పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా వరి కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించనున్నందున ధాన్యం సేకరించే సమయంలో ప్రైవేట్ మార్కెట్ కు చెందిన వ్యక్తుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే, సన్న రకం ధాన్యంలో దొడ్డు ధాన్యం కలువకుండా పకడ్బందీ నిఘా, పర్యవేక్షణ ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం నిల్వలు పంపించడానికి ముందు బస్తాలపై ధాన్యం రకం, కొనుగోలు కేంద్రం కోడ్ నెంబర్ తదితర వివరాలను తప్పనిసరి రాయాలని సూచించారు. జిల్లాలో సరిపడా టార్పాలిన్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, వారం రోజుల్లో మరిన్ని టార్పాలిన్లు జిల్లాకు రాన్నాయని కలెక్టర్ వివరించారు. వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయా లన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించాలని అధికారులకు సూచించారు పంటకోత విషయంలో తేమశాతాన్ని దృష్టిలో ఉంచుకొని హార్వెస్టర్లకు అగ్రికల్చర్ ఆఫీసర్లు అవగాహన కల్పించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు , కాంటాలు, టార్పలిన్లు, గన్ని సంచులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపాలని అధికారులు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు త్రాగు నీరు, టెంట్, మద్దతు ధర సూచిస్తూ ప్లెక్సీ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ధాన్యం తీసుకు వచ్చేలా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్, రవాణా అధికారులు ఇతర రాష్ట్రాల నుంచి వరిధాన్యం జిల్లాలకు రాకుండా పటిష్టమైన నిఘ ఉంచాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు రైతుల కోసం పని చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశం నందు, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, పిడీ డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రఘు, డియం సివిల్ సప్లై రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, జిల్లా తూనికల కొలతల అధికారి అశోక్ రావు, వ్యవసాయ శాఖ %ూణూ%లు,, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, %ణూవీ%, మండల ఐకేపీ ఎపీఎం లు, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్రటరీలు, మరియు సీఈఓ లు, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు, రైస్ మిల్లర్లు, హమాలీ కాంట్రాక్టర్లు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, జిల్లా సహకార శాఖ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, ఐకేపీ శాఖ సిబ్బంది, జిల్లా పౌర సరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ

(మొదటి పేజీ తరువాయి)



తయారు చేసి తీసుకొచ్చారు.తీరొక్క పువ్వులతో, పసుపు కుంకుమలతో అలంకరించిన బతుకమ్మలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్ (స్థానిక సంస్థలు), నగేష్ (రెవెన్యూ)లతో కలిసి బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆటపాటలతో ఐ.డి.ఒ.సి ప్రాంగణం పలకరించే విధంగా ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రత్యేకతను సంతరించకుందన్నారు. మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే కార్యక్రమం బతుకమ్మ పండుగని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గుర్తింపుగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలు మనంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చక్కటి బతుకమ్మలను తయారు చేసిన వారికి బహుమతి ప్రదానం చేశారు. బతుకమ్మ సంబరాలను వచ్చే సంవత్సరం మరిత ఘనంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలకు బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబురాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ పీడీ ఉమాదేవి, డిఎస్సీడిఓ సుషిత, జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, ఇతర జిల్లా శాఖల అధికారులు, మెప్మా సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది. ఇతర మహిళా ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం




**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు బాల సదన్‌లో నిర్వహించడం జరిగింది.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజిని ముఖ్యఅతిథిగా హాజరై అక్టోబర్ 11న జరిగే అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు ఉండే చట్టాల హక్కుల గురించి ,జీవించే హక్కుల గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు బాల్యవివాహాలు చేస్తే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ దృష్టికి కానీ ,పోలీసు వారి దృష్టికి కానీ, న్యాయ సేవాధికార దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు.బాల్యవివాహాలు చేసిన తల్లిదండ్రులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల జరిమానా విధించి నేరంగా పరిగణిస్తారని వివరించారు.1098 నెంబర్ కి ఫోన్ చేయాలి . తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ రూపొందించిన స్ఫూర్తి వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు.చిన్న పిల్లలను పనిలో పెట్టుకోరాదని వారితో పని చేయించుకుంటే చట్టప్రకారం నేరమవుతుందని తెలిపారు .అందుకని ఆడపిల్లలు చదువుకు ప్రాధాన్యత ఇచ్చి మంచిగా చదువుకోవాలని పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ లక్ష్మమ్మ ,డి.సి .పి.ఓ.రాంబాబు ,సిడబ్ల్యుసి మెంబర్ వనజ కుమారి, బాల సదన్ సూపర్డెంట్ శ్రీలక్ష్మి, రేణుక, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.

## అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం అట్టహాసంగా నిర్వహించారు బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరై అక్కడి బంతిపూల బతుకమ్మ కు ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా శానన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహిళలు అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మహిళలను ఉత్సాహ పరుస్తూ వారి అడుగులో అడిగేసి బతుకమ్మ పాటలకు చూడముచ్చటగా ఆటలాడారు. జిల్లా అధికారులు కూడా మహిళలతో పాటు బతుకమ్మ ఆడి ఉత్సాహ పరిచారు. అందరితో కలిసి వారు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డి.అర్.ఓ కె.వి.వి.రవి కుమార్ . మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డి.అర్.డి.ఓ నర్సింహులు, అర్.డి.ఓ నవీన్, డి.పి.అర్.ఓ శ్రీనివాస్, డి.పి.ఓ పార్థసారథి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్,బి.సి.సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, కలెక్టరేట్ ఏ. ఓ .శంకర్ సునీత, కౌన్సిలర్లు సరితా, వరలక్ష్మి, నారాయణమ్మ, మున్సిపల్ ఆర్పీలు, డి.అర్.డి. ఓ మహిళా సంఘాల సభ్యులు,మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు,అర్.టి.సి మహిళా ఉద్యోగులు, కలెక్టరేట్ నుండి మహిళలు,టి.ఎస్.ఎస్ కళాకారులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎస్.ఈ టి.ఎస్.ఎస్.పి.డి.సి ఎల్ కార్యాలయం లో విద్యుత్ ఉద్యోగులు నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.



## సరస్వతీమాతగా వాసవాంబ

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పూర్ణకుంభంతో స్వాగతం





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న 54వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత సరస్వతీ రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా పూజ కార్యక్రమానికి హాజరైన జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబుకు ఉత్సవ కమిటీ అధ్యక్షులు హరిబాబు మరియు ఉత్సవ కమిటీ పలువురు ఆర్యవైశ్య నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఉత్సవ విగ్రహానికి ప్రధాన న్యాయమూర్తి అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూజా కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొనగా పూజా కార్యక్రమం అనంతరం గోపూజ విశేష అభిషేక పూజ సామూహిక పూజా కార్యక్రమాలతో పాటు మహానీరాజనం కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా వడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమా అనంతరం సరస్వతి మాతను పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నందికొల్ల సేవా శోభాయాత్ర భక్తులను ఆకట్టుకుంది.

## కల్వకుర్తి కోర్టులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం కల్వకుర్తి కోర్టులో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలతో బతుక మ్మలను పేర్చి పాటలు పాడుతూ ఆటలా డుతూ బతుకమ్మ ఆటాడారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి కావ్యలు బతుకమ్మ ఎత్తుకొని భక్తి ప్రపత్తు లతో సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. సీనియర్, జూనియర్ కోర్టు మహిళా సిబ్బంది డ్రెస్ కోడ్ తో బతుకమ్మలను నెత్తిపై పెట్టుకుని కోర్టు ముందు ఆడడం పండుగ వాతావరణం నెలకొంది, ఈ కార్యక్రమంలో సీనియర్ కోర్టు సూపర్డెంట్ ఆనంద్, చంద్రశేఖర్, అనిల్ కుమార్, జూనియర్ సివిల్ కోర్టు సూపర్డెంట్ కోట్ర సత్యం, ఆనంద్, రాజేంద్రప్రసాద్, స్వామి గౌడ్ మహిళా సిబ్బంది పార్వతమ్మ, పారిజాత, మాధవి పి శ్రీలత, వి శ్రీలత అలివేలు కే శ్రీలత, సంధ్య దేవి, న్యాయవాదులు భాస్కర్ రెడ్డి, ప్రశాంత్, శ్రీను, నాగరాజు, మల్లేష్, పి, మల్లేష్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## వాలిబాల్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన సింగిలిండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



**చారకొండ, మేజర్ న్యూస్:** విజయదశమి దసరా పండుగ పర్వదినం సందర్భంగా మండలంలోని జూపల్లి లో జూపల్లి వాలిబాల్ అసోసియెషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ ని బుధవారం వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొ న్నారు. క్రీడల్లో చారకొండ, వంగూరు, వెల్దండ మండలాలకు చెందిన క్రీడాకారు లు పాల్గొన్నారు. సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ క్రీడల వల్లశారీరక దృఢత్వం, స్నేహభావం పెంపొందుతాయని అన్నారు. కార్యక్రమంలో గాంధీ యువజన సంఘం అధ్యకుడు పరంజ్యోతి, జూపల్లి వాలిబాల్ అసోసియే షన్ నిర్వహకులు ఇర్ఫాన్, ఇమ్రాన్, నరేష్ వెంకటేష్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయికుమార్, రాములుయాదవ్, ఎండి. సీరాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా కమలాకర్ రావు



**చారకొండ: మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో మంగళవారం జరిగిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి, కార్యదర్శి పుల్లం దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కోట్ల కమలాకర్ రావును పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కమలాకర్ రావు ఎన్నికపట్ల మండల పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు జంగునాయక్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, యాక్టివిటి మెంబర్ గోపాల్, కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వాన్ని పొందాలి

### - ఆశ దినచర్యల రికార్డుల పంపిణీ - జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వాన్ని పొందాలని గర్భవతి ప్రసవించిన తర్వాత తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి. స్వరాజ్ లక్ష్మి ఈరోజు బుధవారం ఆశ కార్యకర్తల పర్యవేక్షకుల సమీక్ష సమావేశంలో సూపర్వైజర్లకు, ఆశ నోడల్ పర్సన్స్‌కు సూచించారు. ప్రతి గర్భవతిని 12 వారాల్లోపే నమోదు చేసుకోవాలని, ఒకటవ రెండవ చెకప్స్ వైద్యాధికారిచే, 3వ, 4వ చెకప్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ గారితో పరీక్షలు చేయించాలి. గర్భవతుల పరీక్షల కోసమే 102 సర్వీసెస్ ను తప్పనిసరిగా వినియోగించుకోవాలి. ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా ప్రసవ ప్రణాళిక సిద్ధం చేయాలని మరియు గర్భవతుల ప్రసవానికి తప్పనిసరిగా ఆశా కార్యకర్తలు వెంట నుండి ఫాలోఅప్స్ చేసుకోవాలి. ప్రతి ఆశ కార్యకర్త తను చేసి రోజు వారి దినచర్యలను వారికి కేటాయించిన రిజిస్టర్లలో తప్పనిసరి నమోదు చేయాలి. కుపోషణ గల పిల్లలకు ప్రత్యేక పోషకాహారంతో (బాలామృతం ప్లస్) పాటుగా విటమిన్ -%ూ%, ఐరన్ సిరప్స్, అవసరమైన వారికి యాంటీబయోటిక్స్ కూడా అందజేయాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్ , %ఙూఎచీూ% మంగమ్మ, %పీూఎజుూ% నీరంజన్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం: జిల్లా ఎస్పీ

**నారాయణపేట మేజర్ న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వోకు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన, ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను, సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్, మత్తు పదార్థాల సేవనం వాటి అనర్దాలు, పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 20 వ తారీఖు లోపు నారాయణపేట జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పిఆర్ఓ సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని మరిన్ని వివరాల కోసం 9703908101, 8712670380 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విధ్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగా సభ్యత్వ నమోదు

### - బిజెపి రాష్ట్ర నాయకులు వేముల నరేందర్ రావు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బుధవారం వనపర్తి అసెంబ్లీ సభ్యత్వ సమన్వయకర్త మున్నూరు రవీందర్ అధ్యక్షతన నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు, సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జి వేముల నరేందర్రా వు మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల నిర్మాణాత్మక బలం బిజెపి సొంతమని కార్యకర్తల కృషి కారణం చేత గుజరాత్, మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్ గోవా రాష్ట్రాల మాదిరి హర్యానాలో కూడా బిజెపి పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించిందని తెలంగాణ రాష్ట్రంలో గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి సాధించిన 77లక్షల 45 వేల ఓట్లలో 75% మందిని బిజెపి సభ్యులుగా నమోదు చేయించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించి 2029 ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టబోతుందని భీమా వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు సమన్వయకర్త మున్నూరు రవీందర్,జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు చురుగ్గా సాగుతుందని అసెంబ్లీ నియోజకవర్గానికి రాష్ట్ర పార్టీ నిర్దేశించిన 35వేల సభ్యత్వాలలో 15000 సభ్యత్వం పూర్తి అయిందని ఈనెల 15 వరకు లక్ష్యం పూర్తి చేయాలని 6 గ్యారంటీ ల పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీలో హామీల అమలులో పూర్తిగా విఫలం చెందిందని ఈ నెల 15 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసుకుని తదుపరి సంస్థ గత కమిటీల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమ కార్యాచరణ తీసుకోవాల్సిన అవసరం ఉందని తద్వారా రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా సభ్యత్వ కన్వీనర్ ఆర్.లోక్నాథ్ రెడ్డి ఓబిసి రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు జిల్లా ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి గౌని హేమారెడ్డి రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి పి.విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కార్యదర్శి బోయల రామ్మోహన్ జిల్లా అధికార ప్రతినిధి %�santos% మీడియా ఇన్చార్జ్ పెద్దిరాజు మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి కల్పన మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,రాజశేఖర్ గౌడ్,రవి నాయక్,ఎండీ.ఖలీల్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్ మండల అధ్యక్షులు అజయ్ గౌడ్ బుచ్చిబాబు గౌడ్ కావాలి తిరుపతయ్య తిరుపతిరెడ్డి,విష్ణువర్ధన్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సూగూరు రాము మామీళ్ళపల్లి రాయన్న నవీన్ చారి వాకిటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# చెప్పులు కుట్టే వారందరికీ లక్ష రూపాయల లోన్ ఇవ్వాలి

### - కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య




**పాలమూరు మేజర్‌న్యూస్:** చెప్పులు కుట్టుకునే ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణం ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిఐటియూ కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చర్మకారుల సంఘం జిల్లా సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. మాట్లాడుతూ చెప్పులు కుట్టే వారికి టూల్ కిట్ ఇవ్వాలని కోరారు. బహుళ జాతి కంపెనీల వల్ల రకరకాల చెప్పులు మార్కెట్లోకి రావడంతో చర్మకారులు తయారు చేసిన చెప్పులకు గిరాకి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బలజాతి మార్కెట్ల వ్యాపారంలో చెప్పులు కుట్టుకునే వృత్తే కనుమరుగయ్యే పరిస్థితి తలెత్తిందన్నారు. చర్మకారులు కుట్టే చెప్పులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జడ్చర్ల మండలం పోలేపల్లి దగ్గర ఉన్న లెదర్ పార్క్ పనులు ప్రారంభిస్తే వెయ్యి మంది దళిత నిరుద్యోగ యువతీ యువకులకు పని కల్పించవచ్చన్నారు. పాలకులు పట్టించుకోక పోవడం వల్ల దళితులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణాల్లో సంతల్లో, తెగిపోయిన చెప్పులు కుట్టడం, బూట్లకు పాలిష్ వేయడం వంటి పనులతో కుటుంబాలను గడుపుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చర్మకారుల సమస్యలు పరిష్కారమయ్యేందుకు మండల స్థాయిలో కమిటీలు వేసుకొని,జిల్లా స్థాయి ధర్నాకు తరలిరావాలని చర్మ కారులను కోరారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏరాములు మద్దతుగా మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఆఫీసు నుంచి 16శాతం, ఎస్సీ కార్పొరేషన్ 52లక్షల రూపాయలు బకాయిలున్నాయని తెలిపారు. ఇయర్ మార్క్ ఫండ్ కింద చర్మకారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల లోన్ ఇస్తే, తోలు, అధునాతన టెక్నాలజీ, కొనుక్కొని వృత్తిని కొనసాగించడానికి అవకాశం ఉంటుందన్నారు. చెప్పులు కుట్టే దళితులంతా ఆర్థికంగా ఎనకబడ్డారని, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. చర్మకారులను ఆదుకునేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంకట్ రాములు,నగేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చర్మకారుల చర్మకారుల నాయకులు పెంటయ్య, మహేందర్, మనోహర్, రామచంద్రయ్య, పాలమూరు రాములు, మన్నెంకొండ, రమేష్, బాలరాజ్, పాల్గొన్నారు.

## కన్యాక పరమేశ్వరి ఆలయంలో ప్రజా ప్రతినిధుల సతీమణులు ప్రత్యేక పూజలు



**కొత్తకోట మేజర్‌న్యూస్:** దసరా దేవి నవరాత్రులు పురస్కరించుకొని కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో కొనసాగుతున్న పూజా కార్యక్రమా లకు మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సతీమణి లక్ష్మి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి కుంకుమార్చనలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో పాటు ప్రజా ప్రతినిధుల సతీమణులు లక్ష్మీ వాసంతిలు బతుకమ్మ పూజా కార్యక్రమం అనంతరం బొడ్డెమ్మలతో సంబరాలు జరుపుకున్నారు. పూజలోపాల్గొన్న మహిళ భక్తులందరూ అమ్మవారికి ముక్కుల సమర్పించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి దేవి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని, కౌన్సిలర్ చింతలపల్లి సంధ్య మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు



**లింగాల, మేజర్ న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సరస్వతి దేవి అవతారంలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లింగాలలోని మార్కెట్లో విద్యుత్ దీప కాంతులతో అందంగా అలంకరించిన మండపంలో కొలువు తీరిన దుర్గామాతకు ప్రతిరోజు భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. మహిళలు బతుకమ్మలను ఏర్పాటు చేసి కోలాటం ఆడారు. బుధవారం మూలనక్షత్రం ఉండడం చేత చదువుల తల్లి సరస్వతిదేవి పూజలో చిన్నారులు పాల్గొని పూజలు చేశారు. చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య భక్తిశ్రద్ధలతో భక్తులు అమ్మవారిని కొలిచారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం నింపి మొక్కుబడులను చెల్లించారు. పూజారి రామాచార్యులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్ఠించడంతో శరన్న వరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు అమ్మవారు దర్శనవి. వచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా దుర్గామాత నిర్వహకులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజి సింగ్ ని శాలువతో ఘనంగా సన్మానించారు. గుండె మల్లేష్ గౌడ్, కిరణ్, చింతపల్లి అశోక్ గౌడ్, చింతపల్లి చండిశ్వర్ గౌడ్, రాకేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవిగా అమ్మవారి దర్శనం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శ్రీ లలిత దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయం దగ్గర నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో ను నిర్వహిస్తున్నారు గణపతి పూజ పుణ్యా వచనం పంచామృతములచే అభిషేకం అర్చన సాయంత్రం కుంకుమార్చన పూజా కార్యక్రమాలు జరిగినవి.

## సిఎం చేతుల మిదుగా నియామక పత్రం అందుకున్న సజ్జనాపూర్ యువకుడు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సజ్జనపూర్ గ్రామానికి చెందిన చెన్నప్ప తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఉద్యోగం సంపాదించాడు బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

# వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు







**తెలకపల్లి మేజర్ న్యూస్ :** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు తెలకపల్లిమండల పరిధిలోని రామ్‌రెడ్డి పల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో కొలువైన దుర్గా మాతను సాంప్ర దాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తు న్నారు. మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు బుధవారం ఏడవ రోజు అమ్మ వారు సరస్వతి దేవి అవతారంలో భక్తు లు దర్శనం చేసుకుంటున్నారు. భక్తులు పూజా ఈ కార్యక్రమంలో బి నరేష్ (ఎస్ ఐ తెలకపల్లి) శ్రీ కన్య దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు బతుకమ్మ సంబరాలు భక్తి శ్రద్ధలతో సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీకాంత్ శర్మ నిర్వాహకులు గ్రామ పెద్దలు దుర్గామాత కమిటీ సభ్యులు రామ్ రెడ్డి పల్లి లోపాల్గొన్నారు.

## సరస్వతి మాత అలంకరణలో అమ్మవారి దర్శనం





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏడవ రోజు అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి వడి బియ్యం పోయడం జరిగింది. అదే విధంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయనతోపాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వారితోపాటు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎడ్మ సత్యం, వెంకటేశ్వర స్వామి దేవస్థానం కల్వకుర్తి చైర్మన్ కల్వ మనోహర్, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, వారిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు, అనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ, భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, అవోప, అనుబంధ సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబాత్రయక్షేత్రంలో 74 రకాల దివ్య హారతులు -శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ







**నారాయణపేట మేజర్‌న్యూస్ :** అంబా త్రయ క్షేత్రంలో 74 రకాల దివ్య హారతులు తిరుమల శ్రీశైలం విజయవాడ పుణ్యక్షేత్రల కంటే ఈ క్షేత్రంలో ఇచ్చే హారతులు చాలా భిన్నమైనవని అంబాత్రాయ క్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఆదిత్యపరా శ్రీ స్వామీజీ అన్నారు, బుధవారం ఉట్కూరు మండలంలోని బిజ్వార్ గ్రామంలోని వెలసిన అంబాత్రయ క్షేత్రంలో రోజు లాగా పూజలు విశేషంగా నిర్వహించారు, ఏడవ రోజు కళా రాత్రి అలంకరణతో అమ్మవారు దివ్యదర్శనం ఇచ్చారు, మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భవాని మాత లు మహిళలతో కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగాయి, అనంతరం పీఠాధిపతి ఆదిత్య పరా శ్రీ స్వామీజీ మాట్లాడుతూలోక కళ్యాణం లోక క్షేమం జనుల యొక్క హితం సర్వ భూత దయాహితం కొరకు హారతులు ఇవ్వడంజరుగుతుందని అన్నారు, ఈ క్షేత్రంలో ప్రతిరోజు పూజలు భవాని మాతలకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం నిమ్మరసం, రాత్రి అన్న ప్రసాదం సమయానికి అందిస్తున్నారని భవాని మాతాలు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, రాత్రి దాండియా నృత్యాలతో అలరిస్తారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు వాసవి మాత దేవాలయంలో తెప్పోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తొమ్మిది రోజులపాటు అమ్మవారి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుచున్నాయి. 19వ దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు సాయంత్రం 7:30 గంటలకు ఆలయంలో తెప్పోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడితోపాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొంటున్నారని, కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. తెప్పోత్సవంలో భాగంగా వాసవి మాత హంస వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. దేవి మాతను ప్రతిష్టించిన ప్రతి మండపంలో నదిలో, కోలనులోను అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం కొలనులో వాహనంపై స్వామివారు దర్శనం ఇస్తారు. అదే మాదిరిగా వాసవి మాత ఆలయంలో అమ్మవారు హంస వాహనంపై దర్శనం ఇవ్వనున్నారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాగలరని కమిటీ సభ్యులు కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వం విజయవంతం చేయాలి : ఎంపీ.డీకే.అరుణ



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమం దేశ వ్యాప్తంగా చాలా పెద్ద ఎత్తున జరుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సెప్టెంబర్ 2న బిజెపి పార్టీ సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆరు సంవత్సరాలకు ఒకసారి జరిగే సభ్యత్వ కార్యక్రమం ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీ. ప్రతి రాష్ట్రంలో, ప్రతి జిల్లాలో, ప్రతి మండలాల్లో, ప్రతి గ్రామాలలో సభ్యత్వ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొనాలి. ప్రతి బూతు నుండి కనీసం 200 సభ్యత్వాలు చేయాలి గడప గడపకు తిరిగి భారతీయ జనతా పార్టీ సభ్యత్వంలో అందరిని భాగస్వాములను చేయాలిఅని ఎంపీ అన్నారు. నిన్న వెలువడిన హర్యానా అసెంబ్లీ ఫలితాలలో భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి వచ్చింది దేశం మోడీ హయాంలో దూసుకెళ్తుంది రానున్న స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యేరావుల రవీంద్రనాథ్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మదనాపురం మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వనపర్తి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి పార్టీ కార్యకర్తలు పెద్దలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చర్లకోల శ్వేత స్మారక క్రికెట్ టౌర్నమెంట్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత స్మారకర్థం జడ్చర్ల మండల పరిధిలోని మాచారం గ్రామంలో మూడు రోజుల స్మారక క్రికెట్ టౌర్నమెంట్ 3 రోజులు నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి. ఉపసర్పంచ్ రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల పట్ల ఎంతో ఆదర అభిమానాలు ప్రదర్శించే ఆమె దూరం కావడం బాధగా ఉందన్నారు. జడ్చర్ల నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన శ్వేత ఆత్మ శాంతి కొరకు టౌర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణిల్ చందర్, నాయకులు ఇంతియాజ్ ఖాన్, నాగిరెడ్డి, శంకర్ నాయక్, విరేశ్, కరాటే శ్రీను,గ్రామస్తులు చారి, తిరుపతయ్య, ప్రభాకర్ రెడ్డి, కృష్ణనాయక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 2028 వరకు ఉచిత బియ్యం కేంద్ర కేబినెట్ నిర్ణయం పట్ల హర్షం

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మరో నాలుగు ఏళ్లు పెదలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమనీ ఈ నిర్ణయం పట్ల నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ కరోనా కాలం నుంచి పేదలకు గరిబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా ప్రతి ఒక్కరికీ ఆరు కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తూ పేదల పెన్నిదిగా వెలుగొందు తున్నారని కొనియాడారు. మళ్ళీ మరో నాలుగు ఏళ్లు 2028 వరకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమనీ అన్నారు. ఇలాంటి ప్రధానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

## గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లాగ్రంథాలయ చైర్మన్ గా మల్లునరసింహారెడ్డి ప్రమాణ స్వీకారానికి, ముఖ్యఅతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి హాజరై నూతన చైర్మన్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరాటి రామచంద్రయ్య,ప్రధాన కార్యదర్శి శ్రీహరి,మండల నాయకులు భూపాల్ రెడ్డి,దేపల్లె వెంకటేష్ గౌడ్,కొల్లూరు ఖాజామైనుద్దీన్,గురుకుంట రాజశేఖర్, పోమాల నరేష్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన వెల్టూర్ యువతి గాయత్రి

### - టీచర్ కావాలన్నా కళ నెరవేరింది

### - నా విజయంలోతల్లిదండ్రులు, భర్త ప్రోత్సాహం ఎంతో ఉంది



**పెద్దమందడి మేజర్న్యూస్ :** ఉపాధ్యాయురాలు కావాలని కలలుగన్నది. లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదివి, అనుకున్నది సాధించి, మిగతా వారికి స్ఫూర్తిగా నిలిచింది. సెప్టెంబర్ 30న విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన గాజులపేట బాలరాజు కుమార్తె గాయత్రి టీచర్(ఎస్జిటీ) ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా గాయత్రీ మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని లక్ష్యం ఉంటే ఏది అడ్డురాదని నిరుపేద కుటుంబానికి చెందిన గాయత్రి అన్నారు. మా తల్లిదండ్రులు బాలరాజు, మన్నెమ్మ మరియు భర్త రాజు ప్రోత్సాహం ఎంతో ఉందని, వారి సహకారంతో కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించానని, ఉద్యోగం రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ 135 చెక్కులు మరియు సీఎం సహాయ నిధి కింద నాలుగు చెక్కులను తాసిల్దార్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు వాకిటి శ్రీహరి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నర్వ మండలానికి ఇప్పటి వరకు రైతు రుణ మాఫీ కింద 4824 మంది రైతులకు సుమారు 42 కోట్ల రూపాయల రుణ మాఫీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. రుణమాఫీ కానీ రైతులకు ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు చెప్పిన మాట ప్రకారం 500 రూపాయలకే సిలిండర్, 2858 కుటుంబాలకు ఫ్రీగా సిలిండర్లు అందజేసిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన తెలియజేశారు. సిలిండర్ రాని వాళ్లకు తప్పకుండా వస్తుందని అన్నారు. మండల కేంద్రానికి జూనియర్ కళాశాల,గురుకుల పాఠశాల, విద్యార్థులకు క్రీడమైదానలకు 7 కోట్ల రూపాయలు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్లులకు ఒక్క కోటి 25 లక్షల రూపాయలు, స్కూల్ రిపేర్లకు రెండు కోట్ల రూపాయలు, తాగునీటి సమస్యకు 30 లక్షల రూపాయలు, రోడ్లకు మూడు కోట్ల రూపాయలు, బీటి రోడ్ల లకు సుమారు 4 కోట్ల రూపాయల, నిధులను తేసుకరావడం జరిగిందని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. నర్వ మండలానికి ఎన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేద్దామంటే అడుగునా అడ్డుపడి జరుగుతున్న పనులకు అటంకం కలగజేస్తునారని ఎమ్మెల్యే ఆగ్ర వ్యక్తం చేశారు. రైతులకు చెప్పిన మాట ప్రకారం 500 రూపాయలు బోనస్ గా ఇస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ బాలరాజ్, కాంగ్రెస్ నేతలు నాయకులు పోలిస్ చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, బీసం రవి కుమార్,అయ్యపు రెడ్డి, సంజీవ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్,మహేష్, అశోక్ గౌడ్, మండల నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్గా ప్రమాణ స్వీకారం చేసిన జ్యోతి అల్వాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజు గౌడ్, 12 మంది డైరెక్టర్లు





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన జ్యోతి అల్వాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ , మహబూబ్ నగర్ మార్కెట్ చైర్మన్ అనిత రెడ్డి సందర్భంగా ఎమ్మెల్యే నూతన చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కి మరియు 12 మంది డైరెక్టర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కి ధాన్యం తీసుకొని వచ్చిన రైతులకు మంచి సేవలు అందించాలని కోరారు. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులకి సరైన పరిపాలన అందించాలని సూచించారు. మార్కెట్ యార్డ్ లో రైతులకి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. నూతన పాలకమండలి మార్కెట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని తెలిపారు.శ్రీమతి జ్యోతి అల్వాల్ రెడ్డి పిలుపు మేరకు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి వచ్చి ఆశీర్వదించినందుకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఎర్రగట్టు మైసమ్మ ప్రతిష్ట

### - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని మూడు ఊర్ల మధ్యనున్న ఎర్రగట్టు మైసమ్మ ప్రతిష్టఘనంగా జరిగింది. గోపాలకృష్ణ స్వామి వేదమంత్రాలతో, హెూమాలతో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకంచేసి దుపా దీప నైవేద్యాలు సమర్పించారు. అజ్జకోల్, రామన్పాడు, తిరుమలా యపల్లి, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కొబ్బరికాయలతో మొక్కుబడులు చెల్లించుకున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఎర్రగట్టు మైసమ్మ ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి రూపాయలు5.00.000. అందజేస్తానని గుడి కమిటీ సభ్యులకు తెలియజేశారు. గ్రామ పెద్దలందరూ ఆలయ కమిటీ సభ్యులు యువకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మార్వో, చైర్మన్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## సరస్వతీ దేవి రూపంలో అమ్మవారి దర్శనం



**కోస్గి మేజర్ న్యూస్:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు దుర్గామాత భక్తులకు సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చారు.బుధవారం పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన దుర్గామాత విద్య దాత్రిగా చిన్నారులకు సకల విద్యలను అందిస్తుంది.బ్రహ్మ పత్నీ అయినటువంటి లక్ష్మీదేవి రూపంలో అమ్మవారు సకల అష్టఐశ్వర్యాలు సిద్ధించే మతాగా అవతరమెత్తి భక్తులకు మెతుకు శ్యామ్ మాధవి దంపతులు, పాకాల శ్రీకాంత్ దంపతులు అమ్మవారి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.నవరాత్రి ఉత్సవాలు 7వ రోజు కూడా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయని పూజారి హంపయ్య తెలిపారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్(2004 బ్యాచ్) మిత్ర బృందం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా అంబేద్కర్నగర్, మున్నూర్వాడలలో దుర్గామాత మంటపాలలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. అనంతరం మహిళలు, చిన్నారులు బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.

## జన శిక్షణ సంస్థను సేవలు వినియోగించుకోవాలి : బీసీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ కలీల్



**పాలమూరు మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతీ యువకులకు జన శిక్షణ సంస్థ అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబ్దుల్ కలీం కోరారు. జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో నారాయణపేట బార్బర్లకు బుధవారం ఏర్పాటుచేసిన పీఎం విశ్వకర్మ నాలుగవ బ్యాచ్ నైపుణ అభివృద్ధి శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. జన శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో వేలాదిమంది వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, బ్యాంకుల ద్వారా పిఎం విశ్వకర్మ కింద లక్ష రూపాయల ఋణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. వృత్తిలో మెలకువలు నేర్చుకొని ఆర్థికంగా స్థిర పడటంతో పాటు కుటుంబాలు బలోపేతం అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ రిసోర్స్ పర్సన్ అశోక్,ఏపీఓ వనజాదేవి,సత్యనారాయణ రెడ్డి,సాయి కిరణ్ రెడ్డి,హర్షద్, బందగి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
10 అక్టోబరు 2024

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం తర్నికల్ తండాకు చెందిన రాత్లవత్ హనుమంతు నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మూడు వేల రూపాయల ఆర్థిక సాయం తన అనుచరులు ద్వారా అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, మండల తాజా మాజీ కో-ఆప్షన్ సభ్యులు రుక్కుమ్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, తర్నికల్ తండా తాజా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ తండా అధ్యక్షుడు గుండ్య నాయక్,రవి నాయక్, శ్రీను నాయక్, రామ్ లాల్ , భాస్కర్ నాయక్,గోపి నాయక్,వెంకటేష్,శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ నాయకుడు క్యామ మల్లయ్య



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామానికి చెందిన బొల్లె హుస్సేన్ అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు క్యామ మల్లయ్య బుధవారం హుస్సేన్ దశదినకర్మ కార్యక్రమానికి విచ్చేసి నివాళులర్పించారు. అనంతరం నిరుపేద కుటుంబానికి బాసటగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాడేమోని శీను డివిటి రాజు పటేల్ ఎండి అమీర్ విష్ణు పాండు క్యామ పర్వతాలు బండి బాలకృష్ణ అంకూరి శీను గుమ్మకొండ శివరాజ్ పరశురాములు శేఖర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఆలేటి లక్ష్మమ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 7వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్ ,శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దున్న రామానుజన్, శేసిరెడ్డి , భాస్కర్,అంజారెడ్డి, పోలే రవి,ఆవ గణేష్, యాదయ్య,జంగయ్య గౌడ్, ఆవ తిరుపతయ్య, మేకల స్వామి, రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వృద్ధురాలు మృతి
## తెలిసినవారు సమాచారం ఇవ్వండి ఎస్సై జగన్మోహన్



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందినదని ఆమె గురించి తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని లింగాల ఎస్సై జగన్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం రాత్రి లింగాలలో బొద్రాయి, ఏకలవ్య విగ్రహం దగ్గర వద్ద ఒక వృద్ధ మహిళ మృతి చెందినట్లు గుర్తించినట్టు తెలిపారు. ఆమె చనిపోయిన ప్పుడు ఆమె ఒంటిమీద నీలిరంగు జాకెట్, నలుపు తెలుపు గల ఒక చాటు ఒక దుప్పటి కప్పుకొని ఉన్నది. ఆమె యొక్క సమాచారం ఏమీ తెలియటం లేదు కాబట్టి ఎవరైనా ఈమెకు సంబంధించిన కుటుంబ సభ్యులు గాని తెలిసినవారు ఉన్నా యెడల లింగాల ఎస్ఐ జగన్మోహన్ ( 8712657737) కు గానీ లింగాల పోలీస్ స్టేషన్ రైటర్ ప్రతాప్ (79897 15205) అచ్చంపేట సిఐ రవీందర్(8712657731) సమాచారం ఇవ్వాలని సూచించారు కోరారు.

## బిజెపి సభ్యత కార్యక్రమంలో పలువురికి సన్మానం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ చేపట్టిన పార్టీ సభ్యత కార్యక్రమంలో భాగంగా శ్రీరంగాపూర్ మండలం నుండి 100 సభ్యతాలు పూర్తి చేసిన వారికి లక్ష్మీకృష్ణ గార్డెన్లో సన్మాన కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు నారాయణ, సభ్యత అసెంబ్లీ కన్వీనర్ మునుర్ రవీందర్ వనపర్తి జిల్లా సభ్యత ఇంచార్జ్ వేముల నరేందర్ రావు ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగపూర్ మండల్ నుండి 100 సభ్యత్వాలు పూర్తి చేసిన వారు, నలవోతుల విష్ణువర్ధన్ మండల అధ్యక్షుడు 150 సభ్యత్వాలు, రాజు తాటిపాముల, కిసాన్ మండల అధ్యక్షుడు 100 సభ్యత్వాలు, ఎల్లస్వామి యాదవ్ శేరుపల్లి మండల ఉపాధ్యక్షుడు 100 సభ్యతాలు,నరేష్ యాదవ్ యువ మోర్చా మండల అధ్యక్షుడు 100 సభ్యత్వాలు , విరాట్ నాగసానిపల్లి మండల ప్రధాన కార్యదర్శి 100 సభ్యత్వాలు పూర్తిచేసిన సందర్భంగా జిల్లా సభ్యత్వ కన్వీనర్ వేముల నరేందర్ చేతుల మీదగా బుధవారం ఈ సన్మాన కార్యక్రమం జరిగింది.

## ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాల జారీపై కాంగ్రెస్ నాయకులు హర్షం
## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జె బోయెజ్



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీలో భాగంగా డీఎస్సీలో అర్హత సాధించిన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి బుధవారం నియామక పత్రాలు అందచేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జె బోయెజ్ వర్షం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జె బోయెజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు పది వేల మందికి పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలను జారీ చేసినట్లుగా పేర్కొన్నారు. ఆగస్టు 2024 మొదటి వారంలో పరీక్ష నిర్వహించిన వెంటనే కేవలం మూడు నెలల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉపాధ్యాయ పోస్టింగ్లు ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెల్లిందన్నారు. ప్రస్తుతం ఈ డీఎస్సీలో అభ్యరులు స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టుల్లో ఏదో ఒక దానికే ఎంపికయ్యేలా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టిందని 1:1 నిష్పత్తిలో జాబితా సిద్ధం చేస్తూ ఆ తర్వాత ఎస్జీటీకి ఎంపికైన వారిది విడుదల చేయనున్నట్లు తెలుస్తోందని అన్నారు. మొదటి జాబితాలో ఉన్న వారెవరైనా రెండో దానిలోనూ ఉంటే ఆ పేరును తొలగించి తర్వాత మెరిట్లో ఉన్న వారిని చేరుస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా టీచర్ పోస్టులకు పోటీపడిన వారిలో అధిక శాతం మంది మహిళలే ఉన్నారని.. వివాహం ముందు, తరువాత వారి ఆధార్కార్డుల్లో ఇంటి పేర్లు వంటి ఇతర వివరాల ధ్రువపత్రాల పరిశీలించిన అనంతరం డీఈవోలు అభ్యర్థుల భర్తలను పిలిపించుకుని ధ్రువీకరించుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. ఏదేమైనా తెలంగాణ మెగా డిఎస్సి 2024 నోటిఫికేషన్లో భాగంగా 11,062 పోస్టులను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భర్తీ చేసున్నట్లుగా తెలిపారు.

## మహిళలకు అండగా షి టీమ్ పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను లైంగికంగా, మానసికంగా వేధించిన అలాంటి వారి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని షి టీమ్ పోలీసులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సత్యసాయి కాలనీలో మహిళలకు విద్యార్థులకు మహిళా చట్టాల పైన, సీసీ కెమెరాలు, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మహిళలకు అండగా షి టీమ్ పోలీసులు పనిచేస్తున్నారని ఎవరైనా లైంగికంగా వేధించిన, మానసికంగా బాధపెట్టిన, సోషల్ మీడియా ద్వారా ఫోన్లో అనుచిత పోస్టులు చేసిన, మీ పిల్లలు స్కూల్ కి వెళ్లి వచ్చే సమయంలో వేధించిన అలాంటి వారి వివరాలు షి టీమ్ %చీశీ% 8712670398 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోయిరావమ్మా బతుకమ్మ



**కోస్గి మేజర్ న్యూస్:** తీరొక్క పూలతో పోయిరావమ్మా బతుకమ్మ అంటూ మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బుధవారం పట్టణంలోని టీచర్స్ కాలనీలోని ఝాన్సీ లక్ష్మీ బాయి మహిళల సంఘము సభ్యులు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వారం రోజులపాటు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ ఆటపాటలతో ఏకరుప దుస్తువులు ధరించి పండగ సంబరాలు జరుపుకుంటూ బతుకమ్మలను నిమజ్జనం కోసం దండం చెరువుకు తరలించారు. ఈసందర్భంగా కాలనీ మహిళలు లలితమ్మ, అరుణరెడ్డి, శ్రీలత, శోభారాణి, వసంత, ఆనంతలక్ష్మి, కమల బాయి, నవీన, సరిత, అనురాధ, స్వర్ణలత, ప్రియాంక,సతెమ్మ,నిఖిత, నిర్మల, పద్మజ, స్వరూప, రాధ సుధ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ



**లింగాల,మేజర్ న్యూస్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య అన్నారు. అంబటి పల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బతుకమ్మ సంబరాలను బుధవారం నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం హెడ్ ప్రొఫెసర్ ఖాసిం వితరణ చేసిన చీరలను ఆయన తండ్రి హుస్సేన్ మహిళలకు అందజేశారు. హుస్సేన్ ను మహిళలు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంగారయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. తెలంగాణ ఉద్యమానికి బతుకమ్మ పండుగ ప్రాణం పోసిందని అన్నారు. అంతరించి పోతున్న కళలను పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పువ్వులతో దేవుళ్లను పూజిస్తాం కాని, ఆ పువ్వులనే బతుకమ్మ రూపంలోపూజించే ఉన్నతమైన మనస్సు తెలంగాణా ప్రజలదని అన్నారు. మహిళలు చిన్నారులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించడం అందరినీ ఆకట్టుకుంది. జానపద కళాకారుల సంఘం మండల అధ్యక్షులు భీముడు ఆధ్వర్యంలో కళాకారుల బృందం ఆట పాటల కార్యక్రమం మధ్య బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగారయ్య, భీముడు, అశోక్, చిన్న, శివ, వెంకటేష్ శాంతమ్మ ,చంద్రకళ , శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2024 పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం 2024 పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. గురువారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, జడ్పి సిఇ.ఒ యాదయ్య ఇతర అధికారులతో కలిసి తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## టీటీ దొడ్డి గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత పై అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని టీటీ దొడ్డి గ్రామ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు ఉన్నది మొత్తం విద్యార్థిని విద్యార్థులు 180 మంది ఉన్నారు. కానీ ప్రస్తుతం ఇద్దరే టీచర్స్ ఉన్నారు. ఇంతకుముందు పాఠశాలలో 5 మంది %వా+ు% లు మరియు 1 స్కూల్ అసిస్టెంట్ ఉండేవారు ప్రస్తుతం ఉన్న ఇద్దరు టీచర్లు కూడా డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారు. ఇద్దరు టీచర్లు వలన విద్యార్థిని విద్యార్థులకు సరైన విద్య అందడం లేదు , కావున పాఠశాల విద్యార్థిని విద్యార్థులపై దయవుంచి ఆరుగురు ఉపాధ్యాయులను ఇప్పుడు కొత్తగా డీఎస్సీలో సెలెక్ట్ అయిన వారిని నియమించాలని వినతిపత్రం ద్వారా కోరగా డీఈవో మరియు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అని గ్రామస్తులు తెలిపారు. ఈ వినతిపత్రం అందించిన వారిలో ఎద్దుల రాముడు, పంపావతి పాటిల్, రావప్పగౌడు, మునిస్వామి, కె రామప్ప, గోనరాం హనుమంతు, అంగటి ఆంజనేయులు ఉన్నారు.

### దేవరకద్ర ను మున్సిపాలిటీగా గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేత - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** హైదరాబాదులో ముఖ్యమంత్రి వారి నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు .అలాగే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారిని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి.వారిని కలిసి .ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయాలని. బుధవారం నాడు వినతి పత్రం అందజేశారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గంలో కోర్టును కూడా మంజూరు చేయాలని దేవరకద్రను మేజర్ గ్రామపంచాయతీ గా నుండి మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా.వరు సానుకూలంగా స్పందించి వీటిని తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారంలో ఆదేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి అధికారులకు తక్షణమే ఆదేశాలు జరిచేయాలను కోరారు.

### యుద్ధం వద్దు శాంతి ముద్దు

**ఇజ్రాయిల్ దాడులను ఖండించండి. - సిపిఎం నాయకులు**




**పాలమూరు మేజర్ న్యూస్ :** యుద్ధం వద్దు – శాంతి ముద్దు, ఇజ్రాయిల్ దాడులను ఖండించండి అంటూ బుధవారం రోజు సిపిఎం మహబూబ్నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోటర్ లైన్ ఏరియాలో సిపిఎం నాయకులు అన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ అమెరికా తన లాభార్జన కోసం అభివృద్ధి చెందిన దేశాలను ఎదగనీయకుండా యుద్ధాలను ప్రోత్సహిస్తుందని, పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న అప్రజా స్వామీక, అన్యాయకరమైన యుద్ధన్ని వెంటనే ఆపాలని కోరారు. సిపిఎం టౌన్ కార్యదర్శి బి చంద్రకాంత్, టౌన్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, మోటర్ లైన్ ఏరియా కార్యదర్శి సయ్యద్ గౌస్, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్, ఉస్మాన్, ఖాదర్, బురాన్, అబ్దుల్లా, కలాం ,జాంగిర్, మహబూబ్ బాయ్, హర్షద్ పాల్గొన్నారు.

### ఐక్యమత్యంతో గ్రామాభివృద్ధి దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ సలహాదారులు ఎన్. కురుమూర్తి

**పాలమూరు మేజర్ న్యూస్ :** రాజకీయాలకతీతంగా ఐక్యమత్యంతో ఉన్నప్పుడే దిగిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని డ్యూటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ సలహాదారులు ఎన్. కురుమూర్తి, అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి, కడియాల మోహన్ అన్నారు. బుధవారం డబల్ బెడ్ రూమ్ కాలనీలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. సంఘం చీలకుండా ఐక్యమత్యంతో ఉండడానికి సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఏ చిన్న అభివృద్ధి జరిగినా సంఘ సభ్యులు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలు వారి బాధ్యతలు వేరైనప్పటికీ సంఘంలో మాత్రం సమస్యల పరిష్కారం కోసమే పని చేయాలన్నారు. ప్రధానంగా రహదారి లేక జిల్లా కేంద్రానికి, సమీప జిల్లాలకు వెళ్లడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారం రోజుల క్రితం రైల్వే అధికారిని కలిసి రహదారిసమస్యను వివరించామన్నారు. దివిటిపల్లి గ్రామ సమస్యలను కలెక్టర్, ఆర్డీవో,ఎంపీడీవో, తహసిల్దార్లతో పాటు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం ఇచ్చామన్నారు. దివిటిపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, గ్రామంలో మద్య నిషేధం కోసం కృషి చేయాలని, శ్రమదానం ద్వారా గ్రామ స్వచ్ఛతను కాపాడాలని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సలహాదారు రాఘవేందర్ గౌడ్ ఉపాధ్యక్షులు హాజీ బాయ్ వంటలు వెంకటేష్ రాజకుమార్ సహాయ కార్యదర్సులు గడ్డమీది గోపాల్, కె బాల చందర్ రాజకుమార్,ప్రవీణ్ , బసవరాజ్,భాగ్యమ్మ, శివన్న, ఖాదర్, జహంగీర్,భానుప్రసాద్, నరేందర్,యాదయ్య, జీవన్, సుమన్ పాల్గొన్నారు.

### జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన దేవరకద్ర మండల నాయకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్:** జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్గా మల్లు నరసింహారెడ్డి పదవి బాధ్యతలు ఎన్నికైన సందర్భంగా. శుక్రవారం రోజు దేవరకద్ర మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు. మినుగోన్ పల్లి పురుషోత్తం రెడ్డి.నరేందర్ రెడ్డి. ఇతర నాయకులు కలిసి జిల్లా కేంద్రంలోని వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఘనంగా. సన్మానించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**






**గండీడ్ మేజర్ న్యూస్:** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సర్దార్ పాపన్న గౌడ్ మార్గదర్శిగా నిలిచాడని, ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయానని ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ చరిత్ర మూలాలు ప్రపంచానికి తెలిసే విధంగా కృషి చేస్తానని,ఆయన పుట్టిన గ్రామం,ఆక్రమించుకున్న కోటాలను ప్రజల అందరితో కలిసి స్వయంగా వెళ్లి చూస్తానని, ఆయన చరిత్రను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధి కోసం అన్ని పార్టీల నాయకులతో సమన్వయం చేసుకొని అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు.గత ప్రభుత్వంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందని కేంద్ర ప్రభుత్వ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని అన్నారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాపన్న గౌడ్ వర్ధంతి,జయంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వం జరిపే విధంగా కృషి చేశానని అన్నారు. ఆనాడు ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేసుకుని గోల్కొండ కోటను జయించిన తీరు ఈ తరానికి ఆదర్శం అన్నారు. ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరూ పాపన్న గౌడ్ చూపిన ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భూస్వాములు,జమీందారుల ఆగడాలను ఎదిరించి పేదల పక్షాన నించారని అన్నారు. అదేవిధంగా మహబూబ్నగర్ పరిసరాల ప్రాంతాలలో దొరలు, జమీందారులను ఎదిరించి పండుగల సాయన్న పేదల కడుపు నింపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో గౌడ్స్ కు వైన్స్ టెండర్లు 15% రిజర్వేషన్లను అమలు చేసినట్లు తెలిపారు.గౌడ్స్ అభివృద్ధి కోసం వైన్స్ టెండర్ల లో రిజర్వేషన్ శాతాన్ని మరింత పెంచాలని ప్రభుత్వాన్నికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్, బిజెపి రాష్ట్ర నాయకులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర గౌడ సంఘం ఐక్య సాధన సమితి అధ్యక్షులు నారాయణ గౌడ్, పిసిసి సభ్యులు నరసింహారావు, గండీడ్, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,కేఎమ్. నారాయణ,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచులు పుల్లారెడ్డి,గోపాల్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం అధ్యక్షులు కోడూరు దస్తయ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా అశ్విని చంద్ర శేఖర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అతి పెద్ద ఉపాధ్యాయ సంఘమైన పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా మహబూబ్ నగర్ కు చెందిన ఆ యూనియన్ సీనియర్ నేత అశ్విని చంద్ర శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘ నాయకులు బుధవారం ప్రకటనలో తెలుపారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగిన పిఆర్‌టియూటిఏస్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో రాష్ట్ర అధ్యక్షులుగా పింగళి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్య దర్శిగా పులగం దామోదర్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా పిఆర్‌టియూటిఏస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు జి.మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డిల ప్రతి పాదన మేరకు రాష్ట్రంలో ప్రాధాన్యత కలిగిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్ష పదవికి అశ్విని చంద్ర శేఖర్ తిరిగి రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయులు గా విధులు నిర్వర్తిస్తున్న అశ్విని చంద్ర శేఖర్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 17 అక్టోబర్ 2002న నియామక మైన నాటి నుంచి నేటి వరకు 22 ఏళ్లుగా ఒక వైపు విద్యా భివృద్ధికి అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ మరో వైపు ఉపాధ్యాయ సమస్యల సాధనయే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న పిఆర్‌టియూటిఏస్‌లో ప్రాథమిక, క్రియాశీలక సభ్యులుగా మండల ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, జిల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా సమర్థవంతంగా పనిచేస్తూ ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలకు, పిఆర్‌టియూటిఏస్ పటిష్టతకు తనదైన శైలిలో కృషి చేస్తున్న అశ్విని చంద్ర శేఖర్ సేవలను గుర్తించి అధిష్టానం మరో సారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా అవకాశం కల్పించడం అభినందనీయం. బాధ్యత యుతంగా పనిచేస్తానని అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. విద్యా, ఉపాధ్యాయ సమస్యల సాధనకై బాధ్యత యుతంగా పనిచేస్తానని పిఆర్‌టియూటిఏస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన అశ్విని చంద్ర శేఖర్ అన్నారు. అధిష్టానంపై తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరికీ అందు బాటులో ఉ%శీ%టూ యునియన్ పటిష్టతకు శక్తి వంచన లేకుంగా కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఏక గ్రీవ ఎన్నికకు సంపూర్ణ సహాయ సహకారం అందించిన రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జి.మదన్ మోహన్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం అంజయ్య, రఘువర్ధన్ రెడ్డి లతో పాటు మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు ఈ సందర్భంగా అశ్విని చంద్ర శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి..!!

**- ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాలు**



**నారాయణపేట మేజర్‌న్యూస్:** ఎస్సీవర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాలు బుధవారం జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపి అక్కడ నుండి కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా బయల్దేరి కలెక్టర్ కి వివిధ అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నారు మొన్న ఆగష్టు 1 వ తేదీన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందని ఈ తీర్పు ద్వారా ముప్పై ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించింది అన్నారు. అయితే ఈ తీర్పు వచ్చిన అర్థ గంటలోనే అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్పందిస్తూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం, దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది అన్నారు కానీ ఇప్పటికీ ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చూస్తాం అందుకు అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువస్తామని ప్రకటించారు. ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా గత రెండు నెలలుగా విద్యారంగానికి సంబంధించి జరిగిన అన్ని కోర్సుల అడ్మిషన్లలో మాదిగ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మరో వైపు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను మరచిపోయి డిఎస్‌ఇ ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వేగవంతంగా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కర్రెప్ప అలియాస్ కళ్యాణ్ మాదిగ ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షులు. గుడిసె వెంకటయ్య మాదిగ. విహెచ్ పీస్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఖాన్. ఎస్సీ ఉపకులల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య ఎస్సీ ఉపకులల జిల్లా అధ్యక్షులు చల్లా వెంకటేష్ ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు హన్మంతు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు జీర్ఖల్ నాగేష్ మాదిగ, బెడ బుదగజంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్యాణం రాజు బెడ బుడగజంగల రాష్ట్ర ఉప అధ్యక్షుడు శిరిగిరీ శ్యామ్ గోపాల్ ఎస్సీ ఉపకులల యాదగిరి జిల్లా అధ్యక్షులు అన్ని మండల అధ్యక్షులు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
10 అక్టోబరు 2024

## గ్రంథాలయం చైర్మన్‌కు ఘనసన్మానం : టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి



**దేవరకద్ర, మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం నాడు మహబూబ్నగర్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ప్రమాణ స్వీకరం చేసినఅనంతరం టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ .పేరూరు అరవింద్‌కుమార్ రెడ్డి వారికి సాలుతో ఘనంగా సన్మానించి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగిరెడ్డి కౌకుంట్ల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్. రెడ్డి. కురుమూర్తి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో పాటు వట్టెం .శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలగోపాల్ ఆశయాలను కొనసాగిస్తాం - పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణా ముదిరాజ్



**పాలమూరు మేజర్ న్యూస్:** హక్కులనేత బాలగోపాల్ ఆశయాలను కొనసాగిస్తామని పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు కృష్ణా ముదిరాజ్ అన్నారు. మానవ హక్కుల వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బాలగోపాల్ గారి 15వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నగారిన వర్గాలకు పీడిత ప్రజల కొరకు ఆయన చేసిన సేవలను ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. వివిధ ప్రజాల కు అండగా నిలిచి వారి తరపున అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి బాలగోపాల్ అని అన్నారు ఆయన లేని లోటు సమాజానికి స్పష్టంగా కనిపిస్తున్నారు. కార్యక్రమంలో తెలంగాణ బహుజన సమితి అధ్యక్షులు ఆలూరి చెన్నయ్య, రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు శివన్న, పాలమూరు లేబర్ సంఘం అధ్యక్షులు గడ్డమీది గోపాల్, బండారి చెన్నయ్య, బి వెంకటేశ్వర్లు, అనుప జంగన్న, వంట కార్మికుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎల్ పెంటయ్య, బాలచందర్, పద్మ,నరేష్, బషీర్, భారత్ ట్రావెల్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ నాయకులు సయ్యద్ అలీ పాల్గొన్నారు.

## గుడిబండలో ఘనంగా బతుకమ్మ పండుగ



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలోని ప్రజలు మహిళలు బతుకమ్మ సంబరాలు పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ప్రతి ఇంటి నుంచి మహిళలు పూలతో బతుకమ్మలు చేసుకొని వచ్చి వివిధ సంస్కృతిక ఆటపాటలతో బతుకమ్మ పాటలతో గ్రామంలోని మారూమ్రోగే. విధంగా పండుగ వేడుకలను జరుపుకున్నారు ఈ పండుగ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనరు ఈ కార్యక్రమంలో గుడిబండ గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు కాంగ్రెస్.సీనియర్ నాయకులు. శ్రీనివాస్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు అమరేశ్వర్ రెడ్డి. గ్రామ నాయకులు. ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ ఎం.పి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి అన్న సుధాకర్ కుమార్తె సుప్రతిక వివాహం ఆంజనేయులు తో ఆర్.జి.గార్డెన్ నందు జరిగింది.ఇట్టి వివాహానికి మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి, మాజీఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా 30వ వార్డు నందు పోస్టల్ డిపార్ట్మెంట్ దయాకర్ రెడ్డి మనుమరాలు నిహారి జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, రంగాపురం కృష్ణా రెడ్డి, బాల్ రెడ్డి, పులేందర్ రెడ్డి, పెద్దింటి వెంకటేష్,చిట్యాల.రాము తదితరులు నందిమల్ల అశోక్ పాల్గొన్నారు.

# ఏవో పై మండిపడ్డ ఎమ్మెల్యే.....

**- రుణమాఫీ జాబితాలను గ్రామాల్లో అతికించాలి - రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



**నర్వ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లాలోని నర్వ వ్యవసాయ అధికారుల తీరుపై మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మండిపడ్డారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్వ మండలంలోని ఆయా గ్రామాలలో రైతులకు రుణమాఫీ అయినటువంటి వారి జాబితాను ఆ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద అతికించాలని ఏవో గణేష్ రెడ్డిని ఆదేశించారు.గ్రామాల్లో లక్ష,రెండు లక్షలు,ఆపైన రుణాలు ఉన్నటువంటి రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు గుర్తించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రుణమాఫీ కానీ రైతులు అధికారుల వద్దకు వస్తే వారికి ఇబ్బందులు కలిగించకుండా పనులను చేసి పంపించాలని ఆదేశించారు. రెండు లక్షల పైన రుణం ఉన్నటువంటి వారు రెండు లక్షల పై ఉన్న మిగతా డబ్బులను కడితే రెండు లక్షలు లోపు రుణమాఫీ అవుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు జరిగే విధంగా తీసుకువచ్చిన రుణమాఫీ పథకాన్ని గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎవరు కూడా అధైర్య పడవద్దని ప్రతి ఒక్కరికి రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వము చేస్తుందన్నారు.గ్రామాల్లో ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉండి రుణమాఫీ వివరాలు,పంటలు, సాగుచేసిన విస్తీర్ణం ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి అట్టి రికార్డును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామంలో ఎన్ని ఎకరాల సాగు భూమి ఉంది, ఎంతమంది రైతులు ఉన్నారు,ఏ రైతు ఏ పంటలను ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు,ఎంత దిగుబడి వస్తుంది, అనే రికార్డులను ఎప్పుడు అడిగిన ప్రతి ఏ ఈ ఓ చూయించే విధంగా ఉండాలన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు





**మక్తల్ మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 99 వసంతములు పూర్తి చేసుకొని 100వ సంవత్సరములోకి అడుగిడుతున్న శుభతరుణములో విజయదశమి ఉత్సవములో భాగంగా బుధవారం మక్తల్ ఖండ కేంద్రంలోని పథ సంచలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సంగంబండ రోడ్ లో గల రేడియంట్ స్కూల్ నుంచి ప్రారంభమై మఖ్తల్ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవిపి రిటైర్డ్ చీఫ్ మేనేజర్ బుగులే పరమేశ్వర్, వక్తగా ప్రాంత కార్య నిర్వహణ సభ్యులు సుబ్రహ్మణ్యం హజరారయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ దేశ పరమవైభవ స్థితి ద్వేయంగా సంఘటనమే మార్గంగా పయనిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 99 వసంతములు పూర్తి చేసుకుని 100వ సంవత్సరములోకి అడుగిడుతున్న శుభతరుణములో అందరికీ శతజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై వై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, బాల్చేడ్ మల్లికార్జున్, కర్నిస్వామి, రేణుక నరసింహ, రాజశేఖర్ రెడ్డి, ఈసరి నాగప్ప, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో చిన్నారులు



**నర్వా మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి.ఉదయం నుంచే బతుకమ్మ పేర్చడంలో నిమగ్నమైన మహిళలు, చిన్నారులు విభిన్న రూపాల్లో అందమైన బతుకమ్మలను పేర్చి వీధుల్లోకి తీసుకువచ్చి బతుకమ్మ ఆడి మురిసిపోయారు. ఆలయాల ప్రాంగణాల్లో, వీధులు,కూడళ్ల వద్ద మహిళల బతుకమ్మ ఆటలతో సందడి నెలకొంది.నూతన వస్త్రాలు, నగలు ధరించి ఒక్కచోటగా చేరి పాటలు పాడుతూ వీడ్కోలు పలికారు. వివిధ ఆకృతుల్లో తయారు చేసిన బతుకమ్మలు అందర్నీ ఆకర్షించాయి.9 రోజుల ఈ వేడుకలో తంగేడు, జిల్లేడు, గునుగు, బంతి, చేమంతి ఇలా ఎన్నెన్నో కుసుమాలు ఈ పండుగ కోసమే పూశాయా అనిపిస్తాయి. బతుకమ్మ పండుగను ఆధ్యాత్మిక సాధకులు సామూహిక 'శక్తి ఉపాసన'గా,ఆత్మచైతన్యానికి మేల్కొలుపుగా భావిస్తారు.బతికించే అమ్మ'అనే ఆరాధనా భావంతో అమ్మవారికి నీరాజనాలు అర్పించటం బతుకమ్మ పండుగలో అంతరార్థం.ఆరోగ్యకర జీవనం,ఆధ్యాత్మిక ఉన్నతి కోసం అమ్మను వేడుకోవటం ఆనవాయితీ.

# పువ్వులను పూజించడం మన తెలంగాణ గొప్ప సంస్కృతి

**- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు**

**- వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఎస్పీ సతీమణి అపర్ణ కుమార్తె ఉత్సవంగా పాల్గొన్న మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ కుటుంబ సభ్యులు**

**- జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి బతకమ్మ సంబరాలు ప్రారంభించారు**



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీస్ అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలలో కోలాటలు బతుకమ్మఆడి అందరిలో ఉత్సవాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసువారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు.'బతుకమ్మ' బతుకుని కొలిచే పండుగ. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం మన తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈపాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, కృష్ణ కిషోర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్,అప్పలనాయుడు,, హెచ్ టి యు ఎస్సై, అంజద్ జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, మహిళ పోలీస్ అధికారులు కార్యాలయ సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## పోలీస్ మీట్‌లో బంగారు పతకం పొందిన ఎస్సై జగన్మోహన్‌కు సన్మానం



**లింగాల, మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఐదు జిల్లాలను కలిపి ఏర్పడిన జోగులాంబ ఏడవ జోన్ పరిధిలో జరిగిన పోలీస్ మీట్ లో శాంతి భద్రతల పరిరక్షణలో ఉత్తమ సేవలకు గాను బంగారు పతకం పొందిన లింగాల ఎస్సై జగన్మోహన్ బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో లింగాల పోలీస్ స్టేషన్ లో ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఎస్సై జగన్మోహన్ విధి నిర్వహణ కనపరిచిన నిబ్బదత్తకు పోలీస్ శాఖ ప్రశంసిస్తూ రెండు పథకాలు ఇవ్వడం గర్వకారణమని అన్నారు. కేసు విచారణ లో బంగారు పతకం అదేవిధంగా నేర స్థలంలో వస్తువుల సేకరణ విషయంలో బ్రాంజ్ మెడల్ పొందడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, నియోజకవర్గ గిరిజన ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, శ్రీశైలం, మల్లయ్య, చెంచేటి శివ, హరితేజ గౌడ్, వినోద్ కుమార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగం సాధించిన పల్లెటూరి వనిత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన శ్రీను భార్య కల్పన ఈ సంవత్సరం కాంగ్రెస్ సర్కార్ నిర్వహించిన డీఎస్సీ రాత పరీక్షల్లో విజయం సాధించి ఎస్‌జిటీ ఉపాధ్యాయురా లుగా ఎంపికయింది. పెళ్లయిన మహిళా వంటింటికే పరిమితం అనే విషయాన్ని కల్పన అవస్తవమని నిరూపించింది. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ ప్రతి మగాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుంది అనేదానికి అతీతంగా ప్రతి మహిళ విజయం వెనుక కూడా ఒక మగవాడు ఉంటాడు అనే విషయం నా జీవితంలో జరిగింది. నా ఈ విజయానికి నా భర్త నా కుటుంబ సభ్యుల సహకారం ఉంది అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కల్పనకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మార్వో మరియు ఎస్ఐ



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** దసరా నవరాత్రుల పండుగలను పురస్కరించు కొని శ్రీరంగాపూర్ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఎస్ పి ఎల్ స్టేడియంలో శ్రీరంగాపురం ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. నేటి నుండి టోర్నమెంట్ ప్రారంభం కావడం జరిగింది. ముఖ్య అతిథులుగా శ్రీరంగాపురం మండల ఎమ్మార్వో మురళి గౌడ్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామకృష్ణ , మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి రాములు యాదవ్ , మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, రామచంద్రయ్య, మండల నాయకులు శ్రీనివాసులు, బహుజన రమేష్, సయ్యద్ నుస్రత్ , యువ నాయకులు యం గంగాధర్ యాదవ్, హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ముందుగా వారు బ్యాటింగ్ బౌలింగ్ చేశారు. అనంతరం మ్యాచిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగాలని చెప్పారు. అందరు టోర్నమెంట్ నిబంధనలు పాటించాలన్నారు. గెలుపు ఓటములను స్వీకరించాలన్నారు. మాదకద్రవ్యాలను అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని ఎస్సై రామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో టీచర్ రాజు, శివరాజు, సలవుద్దిన్, సతీష్, టీం సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవులు అనుభవిస్తూ పార్టీకి వెన్నుపోటు చేయకండి

### - గ్రూప్ తగాదాలు ఉంటే జిల్లా కమిటీతో చర్చించుకోండి - సమిష్టిగా స్థానికంలో సత్తా చాటుదాం

### - ప్రతి కార్యకర్త సభ్యత నమోదులో పాల్గొనాలి - నరేంద్ర మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - పాలమూరు ఎంపీ డీకే అరుణ



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేస్తే గెలుపు మనదేనని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్త సభ్యత్వ నమోదును పెద్ద మొత్తంలో చేపట్టాలన్నారు.ప్రతి బూత్ లో 200 మంది తగ్గకుండా బిజెపి సభ్యత నమోదును చేయించాలన్నారు .100 మందిని సభ్యత్వ నమోదు చేయించిన కార్యకర్తను అభినందిస్తానన్నారు.పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిని సహించేది లేదని ఆమె హెచ్చరించారు.హర్యానాలో బిజెపి గెలుపు కార్యకర్తల విజయమని అక్కడ అన్ని ఎగ్జిట్ పోల్స్‌లో బిజెపి గెలవదని చెప్పాయని కానీ ప్రజలు నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు నమ్మి బీజేపీకి పట్టం కట్టారని ఆమె తెలిపారు.బూటక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయలేదని, రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదని ఆమె విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలను మాయమాటలతో మోసం చేసి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.తెలంగాణలో గత ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టుతో దోచుకుంటే ప్రస్తుత ప్రభుత్వము హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కులుస్తూ లక్షన్నర కోట్లతో మూసి ని సుందరకిరిస్తామని చెప్తూ దోచుకునేందుకు చూస్తుందని ఆమె ఆరోపించారు.అనంతరం కార్యకర్తలకు బిజెపి సభ్యత నమోదును అందించారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, డాక్టర్ రాము, మండల అధ్యక్షులు దశరథ్, డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, గుబ్బ శ్రీనివాస్, ఆకుల అంజన్న, రుతుకుమార్ గౌడ్, కావలి అంజన్న ,నరేష్ వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పేట ఆర్టీసీ డిపో పై వివక్ష ఎందుకు సీఎం సార్?

### - మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని బస్సు డిపోలో బస్సులు సరిపోక ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల ప్రయాణీకులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. సీట్లు దొరకని పరిస్థితుల సుదూర ప్రాంతాలకు నిలబడి ప్రయాణం చేయవలసిన పరిస్థితులు వస్తున్నాయి. వృద్ధులకు దివ్యంగులకు బస్సుల్లో సీటు దొరకని పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా జిల్లా మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచినప్పటికీ సీఎం స్వయంగా ప్రాతినిధ్యం వహిస్తున్న, అభివృద్ధికోసం కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కాడ) ఉన్నప్పటికీ, నారాయణపేట జిల్లా కేంద్రానికి వివక్షత మారలేదని మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో అసహనం వ్యక్తం చేశారు. ఆర్టీసీ డిపో, బస్టాండ్, ఇతర జిల్లా కేంద్ర బస్టాండ్లతో పోల్చుకుంటే ఆమడ దూరంలో ఉన్నాయి. అంతెందుకు పేట జిల్లాగా ఏర్పాటై ఆరు సంవత్సరాలు అయినప్పటికీ కాలం చెల్లిన డొక్కు బస్సులతోనే పని నడిపిస్తున్నారు. రెండు సెమి లగ్జరీలు, కొన్నె డీలక్స్ బస్సులు ఉండటం వల్ల, మహాలక్ష్మి పథకం వల్ల మహిళా ప్రయాణికుల రద్దీ వల్ల డబ్బులు పెట్టి ప్రయాణిస్తున్న అనేక ఇబ్బందుల సీట్లు దొరక ఇబ్బందుల పాలవుతున్నారు. ప్రభుత్వానికి రాష్ట్రంలోనే నారాయణపేట బస్ డిపో నుండి అత్యధికంగా ఆదాయం వస్తున్నప్పటికీ సూపర్ లగ్జరీ మరియు డీలక్స్ పెంచమని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్న అధికారులు పాలకవర్గం పెడచెవులు పెడుతున్నారు. మరోవైపు కరీంనగర్ జిల్లాకు పైలెట్ ప్రాజెక్టు కింద దాదాపు 30 విద్యుత్ చార్జింగ్ బస్సులు మంజూరు చేసే బదులు ప్రతి జిల్లాకు రెండు లేదా మూడు బస్సులు పేట డిపో తో పాటు అన్ని జిల్లా బస్ డిపోకు ఇవ్వకపోవడం విచారకరం అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరుకు ఆపై మంత్రాలయానికి బస్సులను రద్దు చేయడం కూడా వివక్షలో భాగమేనని తెలుస్తుంది. కాబట్టి పేట పై ముఖ్యంత్రి గా ఒక కన్ను వేయండి. వివక్షను వీడి నారాయణపేట ఆర్టీసీ డిపోను అన్ని విధాలా అభివృద్ధి చేయండి అని కోరారు.

## నేడు ఖిల్లా గణపురం మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

### - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం ఖిల్లా గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమా లు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు మొదటగా గురువారం ఉదయం 10:30 గంటలకు ఆగారం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల అదనపు గదులను ప్రారంభించనున్నారు 11:30 గంటలకు వెంకటాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సగరుల కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించనున్నారు. 12:30 గంటలకు ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సింగిల్ విండో కార్యాలయం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు మధ్యాహ్నం 3 గంటలకు సల్కెలాపురం గ్రామం నుంచి హైదరాబాద్ కు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు 5:30 మామిడిమాడ గ్రామంలోని అమ్మవారి మండపాన్ని సందర్శించి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సాయంకాలం 6 గంటలకు సల్కెలాపురం గ్రామంలోని దుర్గాదేవి మండపాలను మీ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

# మెడికల్ కళాశాలను పరిశీలించిన ఇంజనీర్ల బృందం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు బుధవారం టీజీ ఎంఐడిసి ఇంజనీర్ల బృందం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించింది. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రా%శీ%కిషన్ తో కలిసి టీజీ ఎంఐడిసి చీఫ్ ఇంజినీర్ దేవేందర్ కుమార్, ఎస్.ఈ. సురేందర్ రెడ్డి, ఈ ఈ జైపాల్ రెడ్డి,లు కళాశాల భవన సముదాయాన్ని చూశారు. కళాశాలలో వివిధ విభాగాల ఏర్పాటు, అవసరమైన పరికరాలు, కల్పించాల్సిన వసతులు గురించి చర్చించారు. అలాగే అదే ఆవరణ లో నర్సింగ్ కళాశాల నిర్మాణం విషయాన్ని చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్ ప్రస్తావించారు. త్వరలోనే చిన్నపిల్లలు, తల్లులకు కళాశాలకిందిఅంతస్తులో సేవలు అందించే అంశం చర్చకు వచ్చింది. అందులో భాగంగానే కళాశాల భవనంలోని కింది అంతస్తులోని గదులను చీఫ్ ఇంజనీర్ పరిశీలించారు. అయితే కళాశాల ప్రిన్సిపల్ కళాశాలకు రోడ్డు, ప్రహరీ, మార్చురీ నిర్మాణం గురించి చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన త్వరలోనే అన్నీ ఒక్కొక్కటిగా నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, టీజీ ఎంఐడిసి డీ ఈ ఈ కృష్ణమూర్తి, ఏ.ఈ. సాయి మురారి పాల్గొన్నారు.

# అదుపు తప్పితే ప్రమాదమే

## - పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించాలి
## - ప్రమాదాల నుంచి కూలీల ప్రాణాలను కాపాడాలి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాలకు కూలి పనులకై ప్రమాదమని తెలిసినా స్థాయికి మించి ఆటో, బొలోరో వాహనాల్లో తరలి వెళ్తున్నారు .కూలీలు ప్రతిరోజు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పదుల సంఖ్యలో ఆటో, బొలెరో వాహనాలలో కూలి పనులకు కూలీలు తీసుకెళుతున్నారు. ఎక్కడో ఒకచోట మితిమీరిన కూలీలతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదం జరిగి విలువైన ప్రాణాలు పోతున్న సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. పొట్ట కూటికోసం కూలీలు ప్రమాదం అని తెలిసిన కిక్కిరిసిన వాహనంలో కూలి పనులకు వెళ్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలకు సెలవు ఇవ్వడంతో విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులుతో కలిసి కూలి పనులకు వెళ్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కూలీలు ఇతర మండలాలకు వెళ్లి పత్తి తీసే కూలి పనులకు వెళుతున్నారు.పత్తి తీసే కూలి కి డిమాండ్ ఉండడంతో స్థాయికి మించి వాహనాలలో కూలీలు వెళ్తున్నారు .కూలీలను తీసుకెళ్తున్న వాహనాలు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగి విలువైన కూలీల ప్రాణాలు పోతే ఆ కుటుంబాలకు భరోసా కల్పించే వారు ఎవరని ప్రశ్న తలెత్తుతుంది .కూలీలను తీసుకెళ్లి వాహనాల యజమానులు తమ వాహనాలలో స్థాయికి తగ్గ కూలీలను తీసుకెళ్లడమే మంచిదని పలువురు కోరుతున్నారు .స్థాయికి మించి కూలీలను తీసుకెళుతున్న వాహనాలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి కూలీలకు జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని శబరి దత్తకాలనీలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి వాకిటి లలిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలతో కలిసి బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆటపాటలతో నృత్యాలతో అలరించారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలను 9 రోజుల పాటు రోజుకో పూలతో ముస్తాబు చేసి, నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహిస్తారని, ఆఖరి రోజు పూజల అనంతరం చెరువుల్లో ఘనంగా నిమజ్జనం చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నారాయణరెడ్డి బాలాజిసింగ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వరం కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. ప్రజాపాలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, భూపతిరెడ్డి, వెంకటయ్య గౌడ్, యాట నరసింహ, కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమం కోసం కృషి చేయండి

## - నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి - అట్టహాసంగా ఏఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకారం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం నూటికి నూరు రూపాయలు కృషి చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాలకవర్గానికి సూచించారు. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , వైస్ చైర్మన్ గా రాజెందర్ గౌడ్, 12 మంది డైరెక్టర్లుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన పాలక వర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ కి ధాన్యం తీసుకొని వచ్చిన రైతులకు మంచి సేవలు అందించాలని కోరారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులకి సరైన పరిపాలన అందించాలని సూచించారు. మార్కెట్ యార్డ్ లో రైతులకి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. నూతన పాలకమండలి మార్కెట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గత పాలకులపై విరుచుకుపడుతూ తెల్ల కాగితాలపై జీవోలు తీసుకువచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రజలకు కావలసింది జీవోలు కాదని, పనులు జరగాలని అన్నారు. తను తలుచుకుంటే అలాంటి జీవోలు వందల్లో తెస్తానని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి డాక్టర్ నడిపిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ , మహబూబ్ నగర్ మార్కెట్ చైర్మన్ అనిత రెడ్డి, నాయకులు బాద్మీ శివకుమార్, బుర్ల వెంకటయ్య, మీనాజుద్దీన్, మాలిక్ షాకీర్, ఎండి గౌస్ రబ్బాని, జెడి నిత్యానందం, అశోక్ యాదవ్, జనార్దన్ రెడ్డి, బుక్క వెంకటేశం, అల్వాల్ రెడ్డి, వీరస్వామి, కౌన్సిలర్ చైతన్య చౌహన్, గౌస్, బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో ప్రజల పక్షాన నిలబడే నాయకులకు అరెస్టులు తప్పవు

## - మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మ ఇండస్ట్రీ ఏర్పాటుకు భూ సేకరణను వ్యతిరేకిస్తూన బిఆర్ఎస్ నాయకుల అరెస్టులను ఖండిస్తూ మాజీ వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి చేపట్టిన పాదయాత్రను కొత్తకోట పోలీసులు భగ్నం చేస్తూ బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ వ్యవస్థతో కుమ్మక్కై రైతులను నిలువున ముంచుతున్న సీఎం రేవంత్ రెడ్డి చర్యలను తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణలో ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకులకు అరెస్టులు ఏమి కొత్త కావని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లో అరెస్ట్ అయిన వారిలో మాది జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడు, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, విశ్వేశ్వర్, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, 11వ వార్డు ఇన్చార్జ్ నరమన్ అయ్యన్న, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, అద్వానీ శీను బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఓటింగ్ యంత్రాల భద్రతా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ - ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**నాగర్‌కర్నూల్ మేజర్‌న్యూస్:** ఈవీఎం ఓటింగ్ యంత్రాల భద్రతా విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ సందర్శించి సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులులతో కలిసి ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ డిటి రఘు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా దసరా పండుగ జరుపుకోండి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్ :** దసరా పండుగ ను ఘనంగా జరుపుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆశా కార్యకర్తలకు ఎమ్మెల్యే చిరు కానుకను అందజేశారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ మీకు వృత్తి పట్ల అంకితభావం ఎక్కువ అని, మీరు శ్రమజీవులు అని, మీరు నిర్వర్తిస్తున్న విధులు గొప్పవని ఆయన కితాబు ఇచ్చారు. ఇలాగే మీరు కష్టపడి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి మీకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్క కుటుంబం విధిగా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, కౌన్సిలర్ మోతిలాల్, లత శ్రీ లక్ష్మణ్ నాయక్, రబియా అంజద్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, లీడర్ రఘు, మోయిస్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757